3435

శ్రీ

రామలింగేశ్వర శతకము.

ఇది

గుంటూరుజిల్లా, రేపల్లెతాలూకా, కావూరుగ్రామనివాసులగు

తుమ్మల సీతారామమూర్తి చౌదరిచే

రచియింపఁబడి

మ. రా. శ్రీ భువనగిరి కోదండపాణి బి. ఏ.,

(చెరుకుపల్లి సబ్ రిజిస్ట్రార్)

గారిచేఁబరిష్కరింపఁబడి

బెజవాడ వాణీ ముద్రాక్షరశాలయందు

వి. కే. స్వామిచే

ముద్రింపబడియె.

ప్రథమముద్రణము 500 ప్రతులు.

1910

శ్రీ

రామలింగేశ్వరశతకము.

ఇది

గుంటూరుజిల్లా, రేపల్లెతాలూకా, కావూరుగ్రామనివాసియగు

తుమ్మల సీతారామమూర్తిచౌదరిచే

రచియింపఁబడి

మ. రా. శ్రీ భువనగిరి కోదండపాణి, బి. ఏ.,

(చెరుకుపల్లిసబ్ రిజిష్ట్రార్)

గారిచేఁ బరిష్కరింపఁబడి

బెజవాడ వాణీ ముద్రాక్షరశాలయందు

వి. కే. స్వామిచే

ముద్రింపఁబడియె.

ప్రథమముద్రణము 500 ప్రతులు.

1919

పీఠిక

పాఠకమహాశయులారా!

నేను రెండునెలలక్రిందట రామాంకితముగా నొకకంద పద్యశతకమును వ్రాసి యచ్చొత్తించితిని. దానినిజూచిన పిమ్మట నామిత్రరత్నమగు మ. రా. శ్రీ నాగళ్ళ తాతయ్యచౌదరిగారు నన్నుంగాంచి మిత్రమా! నీవు మరల మనయూరంగల శ్రీరామ లింగేశ్వరస్వామివారి కంకితముగ నొకశతకమును వ్రాయుమని నన్నెంతయు గ్రంథరచనకుం బురికొల్పగా నీశతకమును రచి యించినాడ. ఇందు నాయవివేకముచేత ననేకదోషములుండ వచ్చును. గాన వాని నన్నింటిని దయయుంచి నాకు తెలియం బరచినచో ద్వితీయముద్రణమునందు సవరించుకొనియెద.

ఇట్లు,

1–12–19

గ్రంథకర్త.

శ్రీ

రామలింగేశ్వర శతకము.

(శార్దూల మత్తేభవృత్తములు)

శా॥ శ్రీమద్గోత్రవరాత్మజాహృదయరా♦జీవోదయాదిత్య! నా
నామౌనిస్తుతపాదపంకజ! నిశా♦నాథావతంసేందిరా
భామానాయకసాయకా! దళితపా♦పస్తోమ! కాపూరుష
ద్గ్రామాగార! శరత్పయోధరసమాం♦గా! రామలింగేశ్వరా॥ 1

మ॥ పశురాడ్వాహ! నిరీహ! భక్తజనక♦ల్పా! నాగకేయూర! భా
మశతాభద్యుతిరాజితాంగ! గిరిశా!♦నూనప్రభావాన్వితా
విశదాహార్యనివాసదాసవరదా! ♦ వీరాగ్రగణ్యా! లతాం
తశరాహంకృతిభంజనా! విమలచి♦త్తా రామలింగేశ్వరా॥ 2

శా॥ శ్వేతక్ష్మాధర శీతభూధర శర♦జ్జీమూతకంజాతసం
జాతాబ్జాతముఖీమఖఘ్నమిహికా ♦ జైవాతృకాదిత్యభూం
జాతవ్యోమధునీపటీరదరకా♦శవ్యాళదుగ్ధార్ణవ
శ్రీతన్వీసుతవావణాజితకీ♦ర్తీ॥ 3

మ॥ కరిచర్మాంబర! ఫాలలోచన! శివా! ♦ కారుణ్యరత్నాకరా
మార! భూతేశ! గిరీశ! శంకర! మహే♦శా ధూర్జటీ! పూర్వని
ర్జరవంశాభ్రమహానిలా! విబుధవర్యా! మేచకగ్రీవ! భా
స్కరచంద్రానలనేత్ర! మారమదభం♦గా॥ 4

మ॥ వరకాకోదరహార! ధీరవినుతా! ♦ బాలేందుఖండావతం
స! గజాస్యందన! బాహులేయజనకా! ♦ స్వర్ణాద్రిబాణాసనా!
గిరిజాధీశ! దయాసరిద్వర! పినా♦కీ! దివ్యచారిత్ర! సా
గరతూణీర! వియద్ధునీయుతవరాం♦గా॥ 5

శా॥ శర్వా! సర్వకళాప్రవీణ! మృముఖా♦సా మందహాసానవా
గర్వోద్రేకవిపక్షగాఢ్ఢివయశ♦క్షాదక! గానప్రియా!
సర్వజ్ఞా! ప్రమథేశ! ఖండపరశూ! ♦ శాంతాత్మ! శూలాయుధా!
నిర్వాణాధిపతీ! నుతాద్రిపరిపం♦థీ 6

మ॥ హరిణాంకా! విహభక్షణా! ధృతకపా♦లా! ఫాలనేత్రా! పరా
త్పర! గోరాజపతాక! యాగహరణా! ♦ పద్మాక్షసన్మిత్ర! అం
బరకేశా! పురభంజనా! కదనభీ♦మా! భీమ! యోగీంద్రహృ
త్సరసీజాతనివాస! దాసజననా♦థా॥ 7

మ॥ అనుకంపారసపూరపూరితకటా♦క్షా! దక్షజామాత! దు
గ్ధవసంహార! భవాంబురాశితరణీ! జాయార్ధితాంగ! స
ద్గుణవల్లీనిచయాలవాల! సురబం♦ధూ! సుందరాకార! వా
రణనామానిమిషారిగర్వపరిహా♦రా॥ 8

మ॥ గుణరత్నాభరణా! వినాయకగురూ! కుందేందుమందారహా
రనవీరాట్తురఖేటకాసమశరీ♦రా! పండితోత్తంస! పా
వన! పంచానన! స్వప్రకాశ! వరదా! ♦ వాఙ్మనసాగోచరా!
వనజాతప్రభవాండమందిర! సురా♦ప్తా॥ 9

మ॥ వరశార్దూలమదేభవృత్తముల నీ♦పై ప్రేమతోఁ గాంచూనితిన్
గరుణాత్మా! శతకంబొకండుమిగులన్ ♦ గౌతూహలంబొప్ప నిం
దగయన్ దప్పులు గుప్పలైదనరు స♦త్యంబైనఁ బాటింపకే
కరుణన్ మత్కృతిగైకొనంగదె సితాం♦గా॥ 10

మ॥ కలదే? మేదినిఁ గోర్కెకున్ మితము సౌ♦ఖ్యం బర్థిసంఘంబునన్
దలఁపన్ రోగక్రముగ్గ్లువానికి కదరో ♦ ధర్మచ్ఛాయన్ భోగపుం
జెలికిన్ సిగ్గను వెఱ్ఱికిన్ దెలివియున్ ♦ జిత్తంబునం బ్రేమ, దాం
కలకున్ పీనుగరాజి వెన్కదుఁగు భ♦ర్గా॥ 11

శా॥ సామర్థ్యంబును బూనుశక్తి దనకున్ ♦ సర్వజ్ఞ! విత్తంబులే
దా? ధర్మంబు దలంచు గీడుగలుగున్ ♦ దాఁకుండు నన్యాతిథికిన్
వ్యాధిగ్రస్తుఁడు సంతతంబు భగవ♦ద్ధ్యానానురక్తుండగున్
బాధోరాశిసుతావతంస! హృతపాపా॥ 12

శా॥ పుంస్త్వంబిసుమంత లేని నరుఁడు పూ♦పుంబోఁడి తారుణ్యమున్
హంసానీకవిహీనమైన కొల న♦య్యబ్జాళి లేనట్టి లే
హంసాభావదివం బపుత్రకుని ద్ర♦వ్యాధిక్యమున్ దానవ
ధ్వంసా! సోమలి లేని గీము విత గా♦దా? 13

మ॥ కలపున్ జాపుడు గర్భమున్నదనుకన్ ♦ బాగౌఁగనన్ ధారుణీ
శులు మన్నింతురు సేవ జేయుఁడనుకన్ ♦ జుట్టంబులే తెంతురే
యిలలో వారము పెట్టునంతదనుకే ♦ యేణాంక! కాంతారతిన్
జెలఁగున్ బ్రాయముగ్లునంతదనుకన్ ♦ శ్రీ॥ 14

మ॥ అతివేలక్షుధ రక్తి భుక్తియును ని♦ద్రాసక్తి మెండైన నాఁ
గలుగున్ రోగము నిక్కమిద్ది బుధసం♦గారాతి శేమంబులు
న్నా? లలాటాక్ష! పాసంగుఁ గీడు ధనము♦న్నన్ మిన్నయౌ గర్వము
ల్వలఁ గూడన్ ఘనుఁడైనఁ జుల్కనగు శం♦భూ॥ 15

శా॥ ఇల్లాలై నెతలంచి మాడ వెలయా♦ లెప్పుండు నేయాతనం
బిల్లా నైజగమంగుబందిరి పరో♦పాత్రైనె పుత్రంబకో
వల్లీబాణహరా! యదార్థమగు నే? ♦ స్వప్నంబు పుత్రుండనన్
జెల్లంజాలునె లంజబిడ్డడరయన్ ♦ శ్రీ॥ 16

శా॥ గోవుం గూలిచి రోగపీడితునకుం ♦ గోరోజనం బిచ్చినన్
దేవా! చెట్టును గొట్టి పండ్లిడిన ధా♦త్రీ దేవతా శ్రేణికిన్
దేవాగారము గూల్చి శీతులపికిన్ ♦ దిట్టంబుగా గట్టినన్
శ్రీ విభ్రాజిత! తిన్నసుంత ఫల♦ము న్నే ॥ 17

మ॥ అవమానంబును జెందుకన్న మృతిమే ♦ లాదేవతా హోగమై
న? విఘ్నంబైన కనుపట్టుం జాలమయినన్ ♦ సత్యంబు వీడంగరా
దవనిన్ బ్రాణముపోయినన్ గపటిస్నే♦హం బెప్పుడున్ గూడదో
భవనాశా! గిరిజేశ! దాసజనక♦ల్పా! ॥ 18

మ॥ ఆరణంబల్లునికిచ్చునే? సుతసుద్రా♦వ్యాపేక్షతో నమ్మవాం
డరయన్ గన్నముద్రవ్యవాదు కొనసీ♦యున్ జూచు నేనంబుగా
స్కరుండా దన్యాంగన సెజ్జజేరియటపై ♦ జామిండు దోషంబటం
చుఱుకన్ జూచునె పార్వతీరమణ శంభూ ॥ 19

శా॥ దేవబ్రహ్మణవృత్తులన్ జెరుపంజిం♦తింపంగ రాదన్య రా
జీవాక్షిన్ బొడగాంచినంత నెతమిన్ ♦ జెందంగరాదెప్పుడున్
దావైరంబు గలానిమందిరములో♦నన్ మెక్కరాదింటికిన్
భావంబీయుంగంగూడదో దళితపా♦పా! ॥ 20

శా॥ దీనత్రాణపరాయణంబు గలుగన్ ♦ దుర్గాటనం బేల? ధా
త్రీనాధత్వమ దేల? నైతగలుగన్ ♦ దిట్టంపుచుట్టాలిలన్
బ్రాణస్నేహితుండున్న నేటికి? తను♦త్రాణంబ దేలా? ప్రభా
భానూ! సాహసముండెనేని పగచా♦పా ॥ 21

శా॥ కల్లున్ ద్రావెడువానితోడం జెలిమిన్ ♦ గావింపరాదెప్పుడున్
దల్లిన్ దండ్రిని భక్తిగొల్వమియిలన్ ♦ ధర్మంబుగాదర్థమున్
గొల్లంబెట్టక కీర్తిరాదుకపిపైం ♦ గోపింపగారాదయా
ముల్లోకంబుల నెట్టివారికిని శంభూ! ॥ 22

శా॥ వేదాంతోక్తులు రెంటికెన్న్యుఁడని యు ♦ క్తిన్ వాగ్వాదంబు సు
శ్రీదా! యోగివరుండు గాఁడు మధువున్ ♦ సేవించి ప్రేలంగ నే
గాదొక్కింతయుఁ గౌరవంబరయధీ ♦ రశ్రేష్ఠుఁడంచస్త్రమున్
జేఁదాల్పంగనె గాఁడు వీరుఁడభవా! ♦ శ్రీ॥ 23

మ॥ అధికంబీశు నెఱుంగనట్టి మునిశ ♦ య్యాద్వైత వాదంబుల
త్యధికంబల్లన పుంసకావళికిఁ గాం ♦ తాసక్తి శోభాచయం
బధికంబారయఁ గల్ల పుత్తడికి పా ♦ గాచారముల్మొంచు స
ద్బుధలోకార్చిత! ఉంరులాఁడి కిలయం ♦ టున్॥ 24

శా॥ ఆలిన్బెంచఁగలేక చెప్పుమురు గం ♦ డయ్యా యటంచన్యులన్
జాలిన్ వేడెడివాని జీవనమిఁక ♦ న్యాయంగనల్ చెంగటన్
దాశంబుల్ దగఁగొట్టువాని బ్రదుకున్ ♦ దర్శింపఁగా నేటికో
శైలశ్రేష్ఠసుతామనోబ్జహరిద ♦ శ్వా॥ 25

మ॥ నగుబాటున్ ధనమెల్లఁ గుల్లయగుటల్ ♦ నానాజనుల్దిట్టుటల్
దిగులున్ జెందుట దుర్బలత్వమపకీ ♦ ర్తిన్ బొందుటల్ నిద్రలే
కగడున్ జెందుట సిగ్గులేమియుఁ జికా ♦ కల్లాడుటల్ గ్రుంగుట
బ్బుగఁదా యన్యవధూగతుండయిన శం ♦ భూ॥ 26

మ॥ పొదరింటన్ బులియున్నటుల్ మొగలిమే ♦ ల్పూవులందు ముండ్లట్లువా
రిదమందున్ బిడుగుల్జనించుగతి వా ♦ ర్ధిన్ బుట్టినట్లన్విషం
బుదయంబందుచునుండ్రు సజ్జనుల కీ ♦ యుర్విన్ మహానీచులో
సదయాంతఃకరణా! రణానిలతనూ ♦ జా!॥ 27

మ॥ రతనంబుల్ జనియించునట్లురగహా ♦ రా! మంటిలో సజ్జనుల్
క్షితలంబందుదయించుచుందురు ఖలు ♦ ల్కృతిన్ మహాదుష్కృత
వ్రతతీలోకలవిత్ర! గోత్రతనయా ♦ భావాబ్జరోలంబ! గో
పతివాహా! సితదేహా! మేరునగచా ♦ పా॥ 28

శా॥ ప్రేమన్ వ్యాఘ్రము ముద్దుజేసినటులు♦ర్విన్ వ్యాఘ్రరాజంబుతో
సాముల్ చేయదలంచినట్టిగతి పా♦షాణంబు సింగంబుపై
గామద్వేషణ! యవ్విధమ్ము దలఁపం♦గా వైరముంబూనుటల్
భూమిన్ దా బలవద్గణంబు పయిశం♦భూ 29

మ॥ పరవిత్తంబును గాంచి కుందుటలు చిం♦తన్ బాయుటల్ మూర్ఖుతో
సరసంబాడుట లప్పుజేసి మిగులన్ ♦ సౌఖ్యంబుగా మెక్కుటల్
పరువేమాత్రము లేనిచో నిలుచుటల్ ♦ పామండ్రలన్ గొల్చుటల్
ధరనెవ్వారికిఁగూడ దర్హ మురసా♦రా!॥ 30

శా॥ కోరన్ భాగవతంబు డెప్పుదురనున్ ♦ గోమాయువే వేళలన్
గోరన్ బీన్గుల రోగపీడితుల దా ♦ గోరున్ కుక్షిన్యాంశిలన్
గోరున్ గీరితి సజ్జనుండు మరియున్ ♦ శ్రోణీశ్వరుం డెప్పుడున్
గోరన్ రాష్ట్రసుఖంబు కాంతిజితభా♦నూ!॥ 31

మ॥ తనకున్నంతటిలోన యాచకులకున్ ♦ దానంబు నీకున్న వా
నిని వైశ్వానరసాక్షి పెండ్లయిన రా♦ణిన్ బాసియన్యాంగనా
శ్యనురాగంబుగలాని భూగమణు ద్ర♦వ్యంబంతయు నెక్కుచున్
బనిరాఁబో లెడు వానిజీల్పఁదగు కు♦మ్మా!॥ 32

మ॥ చతురంభోధి పరీతమైన ధరణీ ♦ చక్రంబు పాలించు భూ
పతి గోష్పాదముమాత్రమేనిగొని పో♦వంజాలడీ ధాత్రి చ
చ్చుతఱిన్ వెంబడివెందునున్న యది యా♦చోచ్చే నిల్చునే గాని యీ
గతి మూఢాత్ము లెఱుంగజాలరను లిం♦గా!॥ 33

శా॥ ఆదాయంబును జూడకే ఋణము సే♦యన్రాదు వాక్రువ్వఁగాఁ
రాదుర్విన్ దనపుణ్య మింతయనుచున్ ♦ ద్రవ్యంబులేదంచెదన్
ఖేదంబందఁగరాదు దానొరులకున్ ♦ ఖేదంబుచేకూర్చఁగా
మోదంబందఁగరా దుమారమణ శం♦భూ॥ 34

మ॥ కులహీనుండగువానితోడ సరసో♦క్తుల్ బల్కఁగారాదు గా
కలునుంబోకలులేని చుట్టరికమున్ ♦ గావింపరాదారయన్
గొలువున్మన్నన లేమి గొల్వజనదీ ♦ క్షోణీతలంబందు దీ
ర్పుల వీడందగు లంచగొండులను శం♦భూ! 35

శా॥ కాలజ్ఞంబుగ నిల్పవన్నిలచునే? ♦ గంగాఝరం బింటిలో
యూలన్ గాగిన దప్పునే? పిసుగు లం♦భోగాశ కుప్పించునే?
శూలీ! వర్షములేకయున్న హృతయే♦కుండెంతయు న్గట్టిగా
నాలిన్ బాయునె యున్నముండ్రబదు క♦య్యా! 36

శా॥ చేయంజాలని కార్యసంచయములన్ ♦ జేయంగ కాల్పాప రా
దీయుర్విన్ జెడువానికన్నడును మే♦లేమాత్రమున్ జేయరా
దీయంగూడదు పాపకర్మనకుఁ దం♦డ్రీ పాఱుపత్తెంబు దా
జేయంగూడదు శిక్ష దప్పగయుక్తే ♦ శ్రీ 37

శా॥ లేదాయెంగద వేదశాస్త్రముల నా♦లింపంగ నింపెంతయున్
లేదాయెంగద వావియున్ వరుసయున్ ♦ లేశంబు నీభక్తియున్
పోవాయెంగద బుద్ధి ధర్మముపయిన్ ♦ బోయెంగదా జ్ఞానమున్
శ్రీదా! యిక్కలికాలమందు జగతిన్ ♦ శ్రీ 38

శా॥ కాకంబాసురధామణీధరము శృం♦గంబెక్కి ఆశ్చర్యమున్
గా కాయంచనుగాయగానె పికమా♦సా? కాలుగుత్తుంబిలన్
శ్రీకంఠా! కనుకండబట్టఁ గరియా నే? మేటియా గుఱ్ఱమా
నే కుక్కంతబలంబుచేనలరినన్ ♦ శ్రీ 39

శా॥ దారిద్ర్యంబున నందనున్నిగుల బ్రా♦ప్తంబైనచోఁ బిన్నయా
నారీరత్నముగల్గ వృద్ధదశలో♦నన్ వానకాలంబునన్
గౌరీనాథ! ప్రయాణమైనఁ జలిదీ♦తున్ బూనినన్ జూడఁగా
వేఱేలేదుగదయ్య చావికను వృ♦ద్ధిన్ 40

శా॥ ధీదల్లోకుంపలుదీయఁగోరునెపుడు♦ర్విన్ భాగ్యవంతుండు ను
ద్రీదా! యేడఫుడున్ దలంచుఁ బగరన్ ♦ జెండాడఁబో తెప్పుడున్
ధీదల్ముక్తిరులి కల్మషుండదలచున్ ♦ బేరంపువాఁడెప్డు స్థా
మాధిక్యంబుదలంచు పంచశరభం♦గా 41

శా॥ దానంబిచ్చెడు వేళ జింతిలుట యు♦ద్ధంబునం బెన్ భీతియున్
బోనంబుండిను వేళ శంకయుఁ దపం♦బున్ జేయుచో కోపమున్
స్నానం బెందుట మారుకేళినిలలో♦నన్ గూడదెవ్వారికిన్
దీనస్తోమమురాననీజ! కరుణా♦బ్ధీ 42

శా॥ పూవుం దేనియలోనితేపి భ్రమరం♦బుల్ గన్గొనం జాలుగా
కావం తేనియము భక్తికర్దెలియునే ♦ యట్లే భవత్పాదగా
జీవధ్యానము నిర్మలార్యమటులే ♦ జేయంగజాల్గాక నో
దేవా! పాపులు జేయజాలుదురె ధా♦త్రిన్ 43

శా॥ తానెంతో మొనగాఁడనంచుఁ దనమీఁ♦దన్ గానుపీసంబునిం
పైనన్ లేనిసతీమతల్లి రతిదా ♦ నర్థించినన్ జమ్మఁగా
మ్మా! నాడామహిజాతగౌరి రఘురా♦మాస్త్రాగ్నిలజ్వాలలన్
మేనుం బాయఁడె పంక్తికంధరుఁడు స్వా♦మీ! 44

మ॥ కలుగున్ లాభమదృష్టవంతునకలన్ ♦ గష్టంబులేకుండగన్
జలధిన్ ద్రచ్చినదేవదానవులటుం♦డన్ భార్గవీదేవియున్
విలసత్కౌస్తుభరత్నమున్ వసుమలో ♦ వెంచేసియున్నట్టి యా
జలజాతాక్షునకబ్బఁగాదె నగవా♦సా! 45

మ॥ తనకున్ బ్రాప్తములేనిదెద్దియు బ్రయ♦త్నంబెంత గావించినన్
దనుజారీ! సమకూడనేరదరయన్ ♦ దైత్యుల్ సుఘోషంబుతో
ఘనకష్టంబునఁ గొండదెచ్చి కడలిన్ ♦ గవ్వంబుగానిల్పి ద్ర
చ్చిన నేమాత్రముపొందిరయ్య ఫలమున్ ♦ శ్రీ 46

మ॥ ఇలలో నీచులకబ్బునే? శ్రమనుదా♦మేరీతిఁగావింప శ్రీ
గలవారిన్ గల భోగభాగ్యములు వి♦ఖ్యాతేభకుంభస్థలిన్
గలమాంసంబు లభించు సింగములకున్ ♦ గాకట్లు చేకూరునే? స
కరులకున్ శుకరులకున్ దయాన్వితకటా♦క్షా! 47

శా॥ క్రూరుండెచ్చటనున్న వానికడకే ♦ క్రూరుండు బల్కోరికన్
జేరున్ సజ్జనుడెంతకన్నఁడను దాఁ ♦ జేరంగఁబోఁ డేఁగ వే
జేరున్ జీముగలట్టిపుండుకడకున్ ♦ జేరంగబోదున్నగ
స్తూరిన్ బెట్టిన బొట్టు నెన్నొసటియం♦దున్ 48

మ॥ అతిబాహాబలుఁడాచరించు ఘనకా♦ర్యంబేని కాన్ బూర్వమా
ధృతరాష్ట్రాత్మజుఁడెన్నొ సైన్యములతో ♦ నేతెంచి మత్స్యేశుగో
వితతిన్ బట్టిఁనఁబాఱఁదోలఁడె మహా♦వీరోత్తముండా మరు
త్పతి పుత్రుండొకఁడే సువర్ణనగచా♦పా!॥ 49

మ॥ ధరలోఁద్యాగి పరోపకారమునకై ♦ ద్రవ్యంబులేకున్న ద
గ్గఱ నెంతైనను దెచ్చియిచ్చు మికులన్ ♦ గారుణ్యచిత్తంబుతో
శరదంబంబుధి కేగి తెచ్చి జలమున్ ♦ సస్యోపయోగంబుగా
ధరవర్షింపదె మౌనిలోకనుతపా♦దా! ॥ 50

శా॥ దానాసక్తివిహీనుఁడైన నరుఁడ♦ర్థంబున్న లేకున్నగా
నైనన్ దీనులకీయఁడెట్టులనఁగా ♦ నంధుండు రేవేళయం
దైనన్ దాఁబట లేనఁగన్గొనఁగలం♦డా లోకమల్లే సువి
ధీనానీక విపన్నగౌఘబలభే♦దీ! ॥ 51

మ॥ తనభోగంబును భాగ్యమున్ జెడిననిం♦దన్ గోటికిన్ గుడ్డగోం
ట్లను గూర్చిం మటునింద్యమానె? సిరి నె♦ల్లన్ బాసి యాపాండవుల్
జననిన్ గూడియు నేకచక్రపురి భి♦క్షం బెత్తి జీవింపరే
కనకక్ష్మాధర ధీరక్రూరజనభం♦గా!॥ 52

శా॥ దారిద్ర్యంబున నున్నవాని నెవరున్ ♦ దాక్షిణ్యభావంబుతో
జేరం దీయరు సత్కరించరు గదా ♦ చింతింపఁగా లాస సం
చారా! యెండనువాడి తావిచెడి పు♦ష్పంబున్న నా మీఁద దా
వ్రాయున్ దాఁకదు గాదె దానినిల శ♦ర్వా! ॥ 53

మ వరుసన్ వావి దొఱంగి దేవతలు పూ♦ర్వంబందు వర్తింపఁగాం
దరటుల్ మానవు లిప్పుడున్న డువఁగా ♦ ధర్మం బె? పాథోధిశం
బగ మెల్లన్ దనపుక్కిటం గొనియె లో♦పాముద్రవ్యాప్తాగుఁడే
నరులం దెవ్వరొనర్తురట్లు బుధవం♦ద్యా!. 54

శా. ఉన్నన్ దాఁ జెడు కారణంబు వినఁడే ♦ యుర్విన్ బుధాలాప మె
ట్లున్నన్ రాముని కగ్గు నే యుదగు నే ♦ యా సీత నర్పింపు మా
యన్నా! యంచు విభీషణుండనిన దై♦త్యాధీశుఁ డాలించె నే?
తన్నం గాని, శశాంకభూష! సురవం♦ద్యా. 55

శా. ధీరవ్రాతము సత్సభన్నిలువ భీ♦తిన్ వీడి నీమంతు పి
తామాధుండయి సంతమాత్రమున లో♦టా? వారి కెంతేనిఁ గాం
తారంబందుఁ గుజాగ్రసీమఁ గపు లుం♦డన్ గ్రింద సింహంబులున్
వీరవ్యాఘ్రము దేభ సంఘములు శ♦ర్వా!. 56

మ. ఘనగర్వంబునఁ దన్ను దానెఱుఁగకే ♦ కయ్యంబు గల్పించియున్
దనశక్తున్ బలుఁడైన మానవునితోఁ ♦ దాపోరఁ జేటబ్బు నె
ట్లనఁ బోట్లే లెదిరించి భూధరముతో ♦ నత్యుగ్రతన్ దాఁకినన్
దనపున్ఖంతయు నుగ్గు గాదె మృషుపా♦దా !. 57

మ. క్షితిలో మూర్ఖుఁడు దుష్టకార్యములఁ దాఁ ♦ జేయంగ రాదంచు నే
మతిమంతుండొ వచింప వారిపయి సా♦మర్షాత్ముఁడై మందునే
గతినం చన్నను తప్తతైలము వయిన్ ♦ గాంపంబు బొట్టుంచినన్
సితవర్ణా! వెస భగ్గునన్ వెలుఁగదే? ♦ శ్రీ. 58

శా. మేలుల్ జేయఁ గృతఘ్ను మానవునకా ♦ మీఁదన్ గడున్ గీడగున్
పాలంబోయుచు నిండుకూరిమిని బెం ♦ పన్ బాముకూనన్ విసం
బేలాపోవుమ వృద్ధియేయగును గా ♦ కేమాత్రమున్ దగ్గునే
వాలీశప్రభవాండ పూరితపిచం ♦ డా !. 59

మ. తనతోఁబుట్టువునైన ధర్మపథమున్ ♦ దప్పంగ నవ్వాని బెం
టనె వావీడినఁగూడదు లాభమెటులం ♦ న్నన్ గ్రూరుఁడైనట్టి రా
వణునిన్ బాసి విభీషణుండు ధరణిన్ ♦ బాలింపఁగానర్హతన్
గనెగాదే? రఘురాము జేరి విశదాం ♦ గా!. 60

శా॥ క్రూరస్వాంతుఁ డధర్మబుద్ధియుఁ గృత ♦ ఘ్నుండైన యా నీచుతో
గౌరీనాయక! మంచివాఁడు చెలిమిన్ ♦ గావింప వాఁడట్లయాఁ
బారావారమునందుఁ దియ్యని నదీ ♦ పానీయమున్ జేరినన్
క్షారంబందదె? వెంటనే దనుజశి ♦ క్షా! 61

మ॥ తనభాగ్యంబును నిగ్రహించుకొన ని ♦ ర్ధాత్రిన్ ఘనుండెల్ల నే
వనుఁ గావించినఁ దప్పులేదుసుమి పూ ♦ ర్వంబందు శ్రీకృష్ణుర
క్షణచేయన్ వసుదేవుఁ డల్లఖరమున్ ♦ గాళ్ళంటి ప్రార్థించఁడే
ఫణిరాడ్భూష! మరందభావ! వ్రాతపా ♦ పా! 62

మ॥ ఘనుఁడన్నట్టులఁ దానొనర్చక తిర ♦ స్కారంబు గావింపగా
తనికిన్ గీడొనగూడుఁ బాండవులకున్ ♦ ధాత్రీతలంబర్ధ మి
మ్మని దుర్యోధనుతో ముకుందుఁడన దా ♦ నట్లొప్పకే గూలఁడే
యనిలోనన్ దన మిత్రబాంధవ యుతుం ♦ డై 63

మ॥ తన పూర్వార్జితమైన పాపఫలమున్ ♦ దావెన్క జన్మంబునం
దనఘా! పొందకతీర దేరికిని దా ♦ నావాలినిం గూలనే
సిన పాపంబున రాఘవుండు శబర ♦ శ్రేష్ఠాస్త్రపాతంబునన్
దనువుం బాయఁడె కృష్ణజన్మమున శ్రీ ♦ దా! 64

మ॥ మిగులన్ గష్టముతోడఁ జీమలిడు వల్మీకంబు లూహింపఁబ
న్నగ సంఘంబుల కాలయంబులగు చందంబుర్వి వీసంబులో
సగమున్ బెట్టుటలేక లోభిధనమున్ సర్వేశ! యార్జింపఁగా
దిగమ్రింగున్ దుదకెవ్వఁడో విమల కీర్తీ! 65

మ॥ క్షితినాథాళికి సత్యమే తొడవు చర్చింపంగ సీమంతినీ
తతికిన్ మానమె భూషణంబు తొడవౌ తర్కింప చేదోయికిన్
సితగాత్రాలయ దానమందరికిలన్ జింతింపఁగా విద్యయే
రతనంపుం దొడవౌజుమీ శుధాధగా 66

మ॥ నలకందర్ప జయంతులన్ గెలుచు సౌందర్యంబుచే నున్నల
క్షులఁగోటుల్ దనచేతనున్నను మనోసంజాతు శాస్త్రంబు దా
నలఘుప్రజ్ఞను నేర్చియున్న నవనీశాగ్రేసరుండైన న
వ్వేల నూలబ్బదు శ్లాఘ్యమీయకయె నుర్వ్యైక 67

మ॥ తన కేనాఁడు సుభోగ భాగ్యములు ప్రాప్తంబౌనో యానాఁడె వ
చ్చును బిల్వంబనిలేకయే గడువడిన్ జుట్టంబు లెట్లన్నఁజేఁ
ర్యునకున్ నీరము జేర వానకురియున్ బూర్ణంబుగా శేకమున్
ఘనమోదంబున వచ్చి చేరవె? శుభాంగా 68

మ॥ పెలవానిన్ మదినెంచునట్టి పెలఁతన్ వేవేగ వీడందగున్
ధరయుద్ధంబున భీతినొందు భటునిన్ దాఁగొల్వులో నుంచరా
దరవాన్ నిల్పఁగ రాదు శత్రునృపమిత్రామాత్యునిన్ జారత
స్కరమిత్రత్వము చేయరాదు భవనాశా 69

మ॥ ధరణీనాథుని చెంత నెంతియును మేధావంతుఁడౌ మంత్రి శ్రీ
కర! లేకుండిన రాజ్యకార్యములు సాగన్ జాలవే మాత్రమున్
ధరణిన్ దుండము లేకయున్న యుదగద్దాలాభమా హస్తికిన్
బురవైరీ! మురవైరిబాణ! శివ! శంభో 70

మ॥ శిరమందుండు విషంబు సర్పములకున్ ♦ జింతింపఁ గాఁడోఁకలన్
గరళంబుండును వృశ్చికాఘమునకున్ ♦ గౌరీమనోవల్లభా!
శిరమున్ బుచ్ఛమటంచు దుష్టతతికిన్ ♦ జెప్పంగ వీల్గాకను
స్థిరమై యుండును కాయమెల్ల విషమో ♦ శ్రీ 71

మ॥ పరవిత్తంబులఁ జిత్తమందునను విష ♦ ప్రాయంబుగా నెంచుచున్
బరకాంతతి నెల్లదల్లులగతిన్ ♦ భావింపుచున్ మిత్రుఁడై
ధరలో నదంటికిన్ బరుల్కి నియ్యఁగాఁ ♦ దాగోపమున్ జెందదన్
పురుషుండుండునో యుత్తముండతఁడె శం ♦ భూ! 72

శా॥ నమ్మంగూడదు భోగపుం జెలిప్రమా ♦ ణమ్ముల్ నిజంబంచెదన్
నమ్మంగూడదు భోగభాగ్యములు స్వప్నంబందుఁ దాగాంచినన్
నమ్మంగూడదు మేఘమాకసమున ♦ న్గన్పట్టఁగా వచ్చున
వనమ్మంచున్ బహుమానభక్తజనవిభూ ♦ షా! 73

మ॥ తనభోగంబును భాగ్యమున్ జెడినమీ ♦ దన్ గానుబోరాదు బం
ధునికాంతంబులు కంతికన్ను నిలయం ♦ దున్ నీచమింకద్దిలే
దినచంద్రానలనేత్ర! గాత్రరుచిజై ♦ త్రైకాంత! వీణాంకచా
రణ సిద్ధామరసాధ్యకీర్తితపవి ♦ త్రా! 74

మ॥ తనవీటంగలయట్టి తాపసిమహా ♦ త్మ్యంబున్ నిజాజ్ఞాతలో
వనరూపాతిశయంబు నాత్మజునునీ ♦ హాసారవిస్తారమున్
దనదొడ్డిన్ గలమ్రాఁకుమందు దనయో ♦ ద్దన్ గల్గు విత్తంబు నె
మ్మనమం దెంచరు మానవుల్ సుగుణధా ♦ మా! 75

మ॥ తనకున్ శత్రువు వేఱెలేఁడు తన క్రో ♦ ధంబొక్కటే మూఁడఁగన్
దనకున్ రక్షకుఁడొండులేఁడు తన శాం ♦ తంబొక్కటే గాకఁగన్
దనకున్ స్వర్గము వేఱలేదు తనమో ♦ దంబొండె యూహింపఁగా
దనకున్ ఖేదమె దుర్గతింకొకటిక ♦ ద్దా? 76

మ॥ నలినవ్రాతములేని నిమ్నగ శ్రుతి♦జ్ఞానంబులేనట్టిపా
టి? లసచ్ఛ్వాలహతాతిగర్వితనిశా♦టా! పుణ్యచంద్రానవా
వలిలేకున్న వివాహముల్ వసుమతీ♦వర్యుండు లేనట్టి పీ
డిలలో దీపములేనిగేము వితగా♦దే? 77

మ॥ మృదువాగ్జాలములేని కావ్యము స్వామీ! దేశికాభావమౌ
చదువుల్ వేదమురానివిప్రుఁడు విలా♦సంబెంతయున్ లేని నీ
రదజిహ్వేణి, పటుత్వహీనకుచముల్ ♦ ప్రాజ్ఞుండులేనట్టిగో
ల్వ దయన్ జూపనిఱేఁడు వ్యర్థమె కృపా♦కరా 78

మ. ఘనవిద్యాజ్ఞుల కెంత జెప్పిన సితాం♦గా! మూర్ఖుఁడేమాత్రమై
నను దుర్బుద్ధి నివీడ నేరఁడెటులన్నన్ గంధమున్ బోయుచున్
ఘనసారంబునఁ బాదు జేసి పెనుపం♦గా నుల్లి నింబాయము నే
మును పున్నట్టిగుణంబు లేళము ను శం♦భూ 79

మ. తనయిల్లాలు నిజాజ్ఞమీఱి పరభర్తన్ జేరి తన్నాత్మలో
దృణతుల్యంబుగ నెంచుచున్న సలనా♦తిన్ గూడియుండంగ రా
దనఘా! వెంటనె దానివీఁడి తమచా♦దాంభోజసేవానుర
క్తిని నిల్వందగు సంతతంబుఁ బుషితా♦ర్థీ 80

మ. విపులాత్మా! జలహీనకూపమును నై♦వేద్యంబు దీపంబు ధూ
పములేకుండినదేవుఁడున్ దివసపం♦పాదించు విత్తంబు వి
క్రమమున్ ధైర్యములేనిభూపతి చతు♦స్త్యాగంబు లేనట్టి భో
గమువాల్గంటియు నేల? నేలను శుభాం♦గా 81

శా. ఏవాఁడున్ సిరిలేనిమానవుని కె♦ల్లెట్లో ధనంబబ్బినన్
దానిందించును పెద్దవారి, నిశలో♦నన్ దాల్చు ఛత్రంబిఁకన్
బూనున్ జెప్పులనీట, బట్టుమనునో ♦ భూతేశ! బవ్వాల్ పగల్
గానున్ జూడఁగగోయవద్దమును భ♦ర్గా 82

మ. ధరణిన్ దానము లేకయున్న సిరియున్ ♦ ధాన్యంబు లేకున్న మం
దిరమున్ నిగ్గలమాతలోకమును పృ♦థ్వీదేవతాభావమా
ఘరమున్ జ్ఞానము లేకయున్న చదువున్ ♦ బుత్రుండు లేనట్టియా
నరుజన్మంబును వ్యర్థమే గుణనిధా♦నా! 83

మ. భువిలో శాంతము లేని తాపసిజపం♦బున్ శ్రద్ధవేనట్టి స
ద్భవయున్ జెట్టుట లేనిచేతులు సమ♦జ్ఞానహీనమైయొప్పు సం
భవమున్ గాయలు కాయనట్టితనువున్ ♦ ప్రజ్ఞానిధీ! సేవబం
ధహీనంబగు కోటి యేటికమలా♦త్మా! 84

మ. పరదేశంబున కేగుచుంచిన నకూపారంబులో మున్గినన్
ధరణీధ్రంబున దాగియుండిన నుకాంతారంబులో దూరినన్
సగమై జానువు దాటుచుండిన శక్యంబే? యువ్వారికిన్
కరిచర్మాంబర! శంకరా రామదభం♦గా 85

శా. కారంబారయ లేనికూరయును నోం♦కారంబులేనట్టి మం
త్రాగారంబు ఉపకారహీనజనం ♦ బజ్ఞానసంహార! శ్రీ
కారంబాదిని లేని గ్రంథము పసు♦తారంబు లేనట్టి ప
ల్లీకంపుంగుమిలేని తోట వితగా♦దే? 86

మ. గుణవంతుండగునట్టివాని గుణముల్ ♦ గుతిరెంపఁగా శక్యమే
గుణహీనుండగువానికిన్ కుగుణియే ♦ గుతిరెంపగా నోపు స
ద్గుణరాశీ! భ్రమరంబు పద్మగుణమున్ ♦ గుతిరెంపఁగాఁజాలు జా
లునె మండూకమెఱుంగ నాశ్రితదయా♦కరా! 87

మ. కలరూహింపఁగఁ గల్మిలేములు నెఱుం♦గన్ జాలకే మాత్రమీ
యిలలో నెవ్వడు వారలెవ్వరన నుర్వీశుండు జామాతయున్

వెలయాలున్ దనయుండు యాచకుఁడు నాఁగిన్ ♦ విశ్వంభరాభారధీ
ర! లలాటాక్ష! మహోక్షవాహ! ఫణిహా♦రా 88

మ. ఉఱుముల్పెక్కు లవర్షవత్సరమునన్ ♦ దూహింపఁ గొడ్రాలికిన్
దఱుచాఁ గోరిక లాశలెక్కువ మహాదారిద్ర్యమం దెక్కువా
ధరణిన్ వాదము లల్పబుద్ధికి మహా♦త్మా! పొట్టికిన్ మోదనల్
దాఁ జెయుండును సర్వమౌనిజనవం♦ద్యా 89

శా. వేలున్ లక్షలుఁ గోటులర్బుదములున్ ♦ విత్తంబు నార్జింపఁగా
శూలభ్రాజితహస్త! సాటియగునే ♦ శుద్ధాత్ముఁడౌ జ్ఞానికిన్
నేలన్ రాళ్ళవి పెక్కులున్న నెనయా♦నే మేలిరత్నంబులో
ఫాలాక్షా! గురిగింజ భక్తజనక♦ల్పా 90

మ. ఇలలో లోభిని నీవు చంద్రుఁడవటం♦చింద్రుండవం చెన్నిరీ
తుల బ్రార్థించిన యాచకుండు సుగబం♦ధూ వీసమేనీయఁడే
జలముల్ దెచ్చి ఘటంబునన్నిలిపి ద్ర♦చ్చున్ వెన్నయొక్కింతయున్
గలుగన్ జాలునె యంతెనుమ్మి భవభం♦గా 91

మ. ప్రసవం బుద్భవమైన వెంటనె దిశల్ ♦ బ్రాఁకున్ సుగంధంబటుల్
వసుధన్ సజ్జనుఁ డుద్భవిల్ల సుగుణ♦వ్రాతంబుతో రాజిలున్
విసమో పుట్టినదాఁకి చేదటులె జ♦న్మింపంగనే దుర్జనుం
డసమాక్షా! కుగుణంబులన్ జెలఁగున♦య్యా 92

మ. దొరుకన్నేరదు వెన్నయున్ దఱుపకే ♦ దుగ్ధంబులన్ గుంపటిన్
దఱుచున్ గాఁగియు సుత్తెదెబ్బదినకే ♦ తళ్కబ్బదా పైఁడికిన్
నెతికష్టంబుల నందకున్న నణువే♦నిన్ గీర్తిరాదో దయా
శరధీ! భాగ్యనిధీ! సుధాకిరణభూ♦షా!. 93

శా. సత్యంబెన్నఁడు వీడరాదు కడుఁగష్టంబబ్బినన్ దానవా
వ్నత్యంబందుఁ ద్రిశంకురాజసుతుఁడా • నాడెన్నియో కష్టముల్
నిత్యానందద! లభ్యమైననణువేఁ• నిన్ గల్లమాటాడకే
నిత్యంబైన యశంబుగాంచి కాశిఁగం• డే?. 94

మ. తనవారెవ్వరు లేనితావునను స•త్యంబెంతయున్ లేనిచో
టనుసత్సంగతిలేనిచోట ఋణమున్ • టంకంబునీవట్టిచో
చనువేమాత్రము లేనిచోటఁదనకున్ • సందేహాభావంబుగ
ల్గినచోఁ గాపురముండఁగూడదు పినా•కీ!. 95

మ. పొడుగున్ లావును గొమ్మలున్ ఫలములున్ • బూవుల్ గడున్ గల్గుటన్
వడిగాఁగిరముఁజేరి బూరుగను బ•ల్వాంఛామతిన్ ముక్కుతోఁ
బొడువన్ బండును దూదిరేగుగతి లు•బ్ధుండైన భూమీశునిన్
గడుసేవింప ఫలంబులేదు ఖలభం•గా!. 96

శా॥ యేలా? పద్దము లబ్ధమానవున సూ•హింపన్ స్ఫురద్రూపయౌ
బాలారత్న మదేల? షండునకు బ•ల్పన్నీరు జవ్వాజియున్
మేలాగంధము నేల? కోలమునకున్ • మృత్యుంజయా! దర్పణం
బేలా? చూడఁగఁ బుట్టుగుడ్డికి జితా•రీ! 97

మ॥ జనముల్మెచ్చఁ బరోపకారమునకై • సత్పూరుషుండైనవాఁ
డనఘా! పూనునదెంతభారమగు కా•ర్యంబైన గోగోపర
క్షణకున్ బూర్వము కృష్ణుఁడెత్తఁడె గిరిన్ • జంభారితా రాళ్ళవా
నను వీఁకన్ గురియింప సద్గుణనిదా•నా! 98

మ॥ ధనవంతుండగు వానికిచ్చుటను వి•త్తంబేమిలాభంబు? ని
ర్ధనికుండైనటువంటి వానికిడినన్ • బ్రాపించు లాభంబు వా

ద్ధి నివర్షింప ఫలంబె మేఘమునకున్ • జింతింపఁగా వాడియుం
డినసస్యంబులమీఁదగాక నుతవా • నీ 99

శా. దేవా! కమ్మకులప్రభూతుఁడను ధా•త్రిన్ సర్వపుణ్యాళికిన్
దావౌ తుమ్మలవారయాత్మజుఁడ సీ•తారామమూర్త్యాఖ్యుఁడన్
కావూర్గ్రామనివాసుఁడన్ శతకమున్ • గౌతూహలంబొప్ప నీ
పై విశ్వేశ్వర! వ్రాసినాఁడను నవ•ద్యంబద్దగుండున్ దయా
భావంబూనియు స్వీకరించి సుఖముల్ • ప్రాపింపఁజేయంగదే
నీవే దైవమవంచునమ్మితిని సం•శ్రీ! రామలింగేశ్వరా. 100

సంపూర్ణము.

13435